క్లుప్తంగా

పదోన్నతి కల్పించాలి



భూపాలపల్లి అర్బన్ : ఏరియాలోని క్వాలిటీ డిపార్ట్‌మెంట్‌లో విధులు నిర్వర్తిస్తున్న శాంప్లింగ్ మజ్దూర్ కార్మికులకు శాంపిల్ అసిస్టెంట్‌గా పదోన్నతి కల్పించాలని సీఐటీయూ బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య కోరారు. ఈ మేరకు బుధవారం ఏరియాలోని క్వాలిటీ డిపార్ట్‌మెంట్ కార్మికులను కలిసి రాజయ్య వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేటగిరి–2 శాంపిల్ మజ్దూర్ అని కాకుండా ఖాళీలతో సంబంధం లేకుండా శాంపిల్ అసిస్టెంట్‌గా ఇవ్వాలన్నారు. కోల్ ఇండియాలో అమలువుతున్న క్యాడర్ స్కీమ్ అమలు చేయాలని కోరారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ



భూపాలపల్లి అర్బన్ : ఈ నెల 27న సిద్దిపేటలో జరిగే స్వేరోస్ నేషనల్ కన్వెన్షన్ సమావేశ వాల్ పోస్టర్‌ను బుధవారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ సంపత్‌రావు ఆవిష్కరించారు. అక్షరం..ఆర్థికం..ఆరోగ్యమే స్వేరోస్ లక్ష్యమని డీఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ నరేష్‌కుమార్, స్వేరోస్ సభ్యులు నాగరాజు, అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ ఆఫీసర్‌పై ఫిర్యాదు

కాటారం : స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనికపై బీఆర్‌ఎస్ మండల ఇన్‌చార్జ్ జోడు శ్రీనివాస్ బుధవారం జిల్లా వైద్యాధికారి మధుసూదన్‌కు ఫిర్యాదు చేశారు. వైద్యురాలు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు తన డ్యూటీ సమయంలో సబ్‌సెంటర్లకు సంబంధించిన డాక్టర్లతో విధులు చేయిస్తోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆస్పత్రికి ఎమర్జెన్సీ డెలవరీ కేసులు వస్తే సబ్‌సెంటర్స్ డాక్టర్స్ లేదా స్టాఫ్‌నర్స్, ఏఎన్‌ఎంలతో డెలవరీ చేయిస్తూ మహిళల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. తన డ్యూటీ టైంలో తన ప్రిస్కిప్షన్ లేకుండా రోగులకు తెల్లకాగితంపై మందులు రాసి ఇస్తున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా పేషెంట్ల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. పూర్తి స్థాయిలో విచారణ జరిపి మెడికల్ ఆఫీసర్ మౌనికపై చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్ డీఎంహెచ్‌ఓను కోరారు.

విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడాలి



వాజేడు : నూతనంగా ఉపాధ్యాయ వృత్తిలో చేరిన ఉద్యోగులు విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడాలని ఎస్టీయూ ములుగు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శిరుప సతీష్, ఏళ్ల మధుసూదన్ కోరారు. బుధవారం మండల పరిధిలోని టేకులగూడెం, పేరూరు, లక్ష్మీపురం, చింతూరు, చిన్న గొల్లగూడెం, పెద్దగొల్లగూడెం, చెరుకూరు, ధర్మవరం, కొప్పుసూరు, ప్రగళ్లపల్లి గ్రామాల్లోని పాఠశాలలను వారు సందర్శించారు. ఈ సందర్భంగా వాజేడు మండల శాఖ అధ్యక్షుడు గోవర్ధన్ ఆధ్వర్యంలో నూతన ఉపాధ్యాయుల నుంచి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఉపాధ్యాయులకు ఉద్యోగపరంగా ఎలాంటి సహాయ సహకారాలు కావలన్నా ఎస్టీయూ ఆధ్వర్యంలో అందుబాటులో ఉంటామని తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి

వెంకటాపురం(ఎం) : మండలంలోని నల్లగుంట గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ములుగు సీఐ శంకర్ పేర్కొన్నారు. బుధవారం నల్లగుంట గ్రామస్తులతో మాట్లాడారు. ఎస్పీ శబరీష్ ఆదేశానుసారం నల్ల గుంట గ్రామంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు వెల్లడించారు. గ్రామంలో గుడుంబా, గుట్కాతో పాటు నిషేధిత మత్తు పదార్థాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏమైనా సమస్యలు ఎదురైతే పోలీసుల దృష్టికి తీసుకరావాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక ఎస్సై జక్కుల సతీష్, ట్రెయినీ ఎస్సై మహేష్ ఉన్నారు.

బ్యాంకు వద్ద దళారులను అరికట్టాలి

ఏటూరునాగారం : బ్యాంక్‌ల వద్ద పలువురు దళారులుగా వ్యవహరిస్తూ రైతులను మోసం చేస్తున్నారని రైతు సంఘం మండల నాయకుడు నాసర్ బుధవారం ప్రకటనలో తెలిపారు. బ్యాంకుల వద్ద పలు పార్టీలకు చెందిన వ్యక్తులు బ్యాంక్ అధికారులతో మాట్లాడి రుణాలు ఇప్పిస్తామని, రెన్యూవల్ చేయిస్తామని చెప్పి రైతుల నుంచి కమీషన్లు లాగుతున్నారని పేర్కొన్నారు. అమాయక రైతులు రుణం వస్తుందనే ఆశతో దళారులకు డబ్బులు ఇవ్వడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. ఇప్పటికైనా బ్యాంక్‌ల ఎల్‌డీఎం దృష్టి పెట్టి దళారీ వ్యవస్థను నిర్మూలించాలని నాసర్ కోరారు.

శంకుస్థాపనలకే పరిమితం?

- ప్రారంభం కాని తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయ భవనాలు
- అరకొర వసతులతో విధుల నిర్వహణ
- నిర్మాణ పనులు చేపట్టాలని స్థానికుల డిమాండ్



భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే(ఫైల్)

టేకుమట్ల : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నూతనంగా ఏర్పడ్డ టేకుమట్ల మండలంలో అధికారిక భవనాలు లేక తాత్కాలికంగా విధులు కొనసాగిస్తున్నారు. వ్యవసాయ శాఖ కార్యాలయం రైతు వేదికలో కొనసాగుతుండగా, తహసీల్దార్ కార్యాలయం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కొనసాగుతోంది. ఎంపీడీఓ కార్యాలయం గ్రామ పంచాయతీ భవనంలో నిర్వహిస్తున్నారు. కాగా మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఇరుకు గదుల మధ్య కార్యకలాపాలు ఇబ్బందిగా ఉండడంతో 2021లో కలెక్టర్ ప్రత్యేక చొరవతో రూ.20 లక్షల నిధులను కేటాయించగా అదనపు గదులను నిర్మించి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మార్చి 15న ఎమ్మెల్యే సత్యనారాయణరావు డీఎంఎఫ్‌టీ నిధుల ద్వారా రూ.3 కోట్లను మంజూరు చేసి తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాల భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన చేసి ఏడు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు టెండర్లు పిలవకపోవడంతో భవనాల నిర్మాణం అటకెక్కింది. దీంతో తహసీల్దార్, మండల అభివృద్ధి కార్యాలయ అధికారులు అరకొర వసతుల నడుమ విధులు నిర్వర్తిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అధికార కార్యాలయాలకు వచ్చే ప్రజలు సైతం సరైన సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిధులు మంజూరై శంకుస్థాపన జరిగిన ఇప్పటివరకు భవన నిర్మాణాలు ప్రారంభం కాకపోవడంతో మండల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ స్పందించి అధికారులు నూతన అధికారిక భవనాలను నిర్మించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



కూర్చునేందుకు సౌకర్యం లేదు



తహసీల్దార్ కార్యాలయానికి వ్యక్తిగత పనులు నిమిత్తం వెళ్లినప్పుడు చెట్ల కింద నీడ మినహా కూర్చునేందుకు కనీస సౌకర్యాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులను పడుతున్నాం. అధికారిక భవనాలు మంజూరైనా ఇప్పటివరకు నిర్మించకపోవడం బాధాకరం. ఇప్పటికైనా నిర్మాణాలు చేపట్టాలి.

– కొలుగూరి రమేశ్, టేకుమట్ల

టెండర్ ప్రక్రియ ప్రారంభం కాలేదు

తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల నిర్మాణానికి టెండర్ ప్రక్రియ ప్రారంభం కాలేదు. త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తాం.

– రవి కుమార్, పీఆర్ డీఈ

ప్రతి ఒక్కరికీ బ్యాంకు ఖాతా తప్పనిసరి



మాట్లాడుతున్న బ్యాంకు మేనేజర్ సంతోష్

కాటారం(మహాముత్తారం) : ప్రతి ఒక్కరికీ బ్యాంక్ ఖాతా తప్పనిసరిగా ఉండాలని దీంతో ప్రభుత్వ ప్రయోజనాలు అందుతాయని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సంతోష్ తెలిపారు. మహాముత్తారం మండలం గొల్లపల్లిలో బుధవారం టీజీబ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించారు. బ్యాంక్ సేవలు, బ్యాంక్‌లో ఖాతా ఉండటం ద్వారా కలిగే లాభాలు, తదితర అంశాలపై ప్రజలకు కళాకారులు తమ పాటల రూపంలో వివరించారు. ఈ సందర్భంగా మేనేజర్ సంతోష్ మాట్లాడుతూ డిజిటల్ లావాదేవీలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పీఎంజేజేబీవై, పీఎంఎస్‌బీవై, ఎస్‌బీఐ జనరల్ పథకాలపై ఖాతాదారుడు అవగాహన కలిగి ఉండి వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ సాయి, సురేందర్, బ్యాంక్ సిబ్బంది రాజు, రమాకాంత్, కళాబృందం సభ్యులు వెంకటేశ్, కిరణ్, వీఓఏ సత్యం, శ్రీమాన్, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఉచిత చేప పిల్లల పంపిణీ



చేప పిల్లలను అందజేస్తున్న అధికారులు

కాటారం : మత్స్యశాఖ సహకార సంఘాలకు ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం బుధవారం మండలంలో కొనసాగింది. జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్ ఆధ్వర్యంలో రెండో రోజు మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లోని సహకార సంఘాలకు చేప పిల్లలను అందజేశారు. రెండో రోజు ఏడు లక్షల ఉచిత చేప పిల్లలను పంపిణీ చేసినట్లు అవినాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్లు రమేశ్, కవిత, వేణు, ప్రశాంత్, ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు, సహకార సంఘాల డైరెక్టర్లు, సభ్యులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత



సెల్‌ఫోన్‌ను అప్పగిస్తున్న ఎస్సై శ్రావణ్‌కుమార్

చిట్యాల : మండలంలోని చింతకుంటరామయ్యపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పర్లపల్లి కుమార్ ఇటీవల కాజీపేటకు వెళ్తుండగా మార్గమధ్యలో సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. దీంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా చిట్యాల పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్‌ఫోన్‌ను గుర్తించారు. అనంతరం బుధవారం పోలీస్ స్టేషన్‌లో బాధితుడు కుమార్‌కు సెల్‌ఫోన్‌ను ఎస్సై శ్రావణ్‌కుమార్ అప్పగించారు. ఈ సందర్భంగా సీఈఐఆర్ ద్వారా సెల్‌ఫోన్‌ను గుర్తించిన పోలీస్ సిబ్బంది కోమల, మమత, లాల్‌సింగ్‌లను ఎస్సై అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రెయినీ ఎస్సైలు మహేష్, రాజశేఖర్, తదితరులు ఉన్నారు.

విద్యుత్ షాక్‌కు గురైన మహిళ



చికిత్స పొందుతున్న కేలోత్ సోమిడి

ములుగు రూరల్ : మిర్చి పంటకు నీళ్లు పారిస్తున్న ఓ మహిళ విద్యుత్ షాక్‌కు గురైంది. మండలంలోని దేవగిరిపట్నం గ్రామానికి చెందిన కేలోత్ సోమిడి తన వ్యవసాయ క్షేత్రంలో మిర్చి తోటకు నీళ్లు పారిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురికాగా గాయాలయ్యాయి. దీంతో గమనించిన కుటుంబ సభ్యులు ములుగు ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



మొగుళ్లపల్లి : పరామర్శిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

చిట్యాల : మండల కేంద్రానికి చెందిన ముత్యాల నర్సయ్య, ముచినిపర్తి గ్రామానికి చెందిన ఇంగిలి లాలయ్య, అలాగే చల్లగరిగకు చెందిన పసరగొండ రమేశ్, చైన్‌పాక గ్రామానికి చెందిన గుర్రం రాహుల్ ఇటీవల మృతి చెందారు. కాగా బాధిత కుటుంబ సభ్యులను మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ బుధవారం పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట నాయకులు పిట్ట సురేష్, ఏరుకొండ రాజేందర్ గౌడ్, బానోత్ శ్రీనివాస్ నాయక్, దామెర రాజు, నోముల నాగరాజు, వలబోజుల నరేష్, రాజు, సాంబయ్య, శశి తదితరులు ఉన్నారు.

పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర..

మొగుళ్లపల్లి : మండలంలోని రంగాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన లోకుల బోయిన మహేందర్, బాల్త చేరాలు, కీర్తి రాజయ్య కుటుంబాలను బుధవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు బాధిత కుటుంబాలను పరామర్శించారు.

కాటారంలో..

కాటారం : మండల కేంద్రానికి చెందిన మాదారపు రమేశ్, సింగనబోయిన సురేందర్ ఇటీవల మృతి చెందారు. కాగా బాధిత కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు బుధవారం పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అధైర్యపడొద్దని మనోధైర్యంతో ఉండాలని సూచించారు. పుట్ట మధు వెంట మండల ఇన్‌చార్జ్ జోడు శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, ఊర వెంకటేశ్వర రావు, పంతకాని సద్యలి, గాలి సడువలి, తైనేని సతీశ్, జక్కు శ్రావణ్, నరివెద్ది శ్రీనివాస్, గుండ్లపల్లి అశోక్, గంట సమ్మయ్య ఉన్నారు.



టేకుమట్లలో..

టేకుమట్లలో..

టేకుమట్ల : మండలంలోని వెల్లంపల్లి గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సోల్లేటి రాములు ఇటీవల మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాన్ని మండలంలోని వివిధ గ్రామపంచాయతీలలో పని చేస్తున్న కార్మికులు పరామర్శించి, యూనియన్ తరఫున ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మార్క శరత్ బాబు, నాయకలు తిరుపతి, సదయ్య, మధు, మహేందర్, మధు తదితరులు పాల్గొన్నారు.



కాటారం: పరామర్శిస్తున్న పుట్ట మధు



చిట్యాల: పరామర్శిస్తున్న సాగర్ తదితరులు

విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలి

చిట్యాల : విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఉన్నతంగా ఎదగాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, షీ టీం ఎస్సై ఖాన్ సూచించారు. ఈ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భూపాలపల్లి షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చక్కగా చదువుకుని ఉన్నతంగా ఎదగాలని కోరారు. కళాశాలలో ఎలాంటి సంఘ విద్రోహ చర్యలు పాల్పడకుండా విద్యార్థినుల పట్ల మర్యాద కలిసి ఉండాలని తెలిపారు. ఇంటర్మీడియట్ అనేది విద్యార్థులలో కీలకమైన దశ అని ఈ దశలో విద్యార్థులు అప్రమత్తంగా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది కర్నాజీ, బాలకృష్ణ, తిరుమలారావు, రాజు, భూపాలపల్లి షీం టీం సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి అభివృద్ధి చేసే ఉద్దేశమే లేదు

- ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజేంద్రప్రసాద్



మాట్లాడుతున్న రాజేంద్రప్రసాద్

కాటారం : మంథని నియోజకవర్గ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్న ఉద్దేశం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు ఏ మాత్రం లేదని ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పూసాల రాజేంద్రప్రసాద్ ఆరోపించారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మంత్రికి సీఎం కావాలనే ఉద్దేశంతో ఉన్నారే తప్ప సొంత నియోజకవర్గ ప్రజల అభివృద్ధి, సంక్షేమం పట్టించుకోవడం లేదన్నారు. కాటారం నుంచి కొయ్యూర్ వరకు గల రహదారి నిర్మాణం నెలలు గడుస్తున్న పూర్తికావడం లేదని సంబంధిత కాంట్రాక్టర్‌ది మంత్రి స్వగ్రామం కావడంతో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఇసుక లారీలు బంద్ చేయిస్తానని ఎన్నికల ముందు చెప్పిన శ్రీధర్‌బాబు రోడ్డు ప్రమాదాల్లో అనేక మంది ప్రాణాలు పోతున్న ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. రైతులకు రైతు భరోసా ఇవ్వాలని లేకుంటే బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మల్హర్ మండల ఇన్‌చార్జ్ బొమ్మన భాస్కర్‌రెడ్డి, బీజేవైం జిల్లా ప్రధాన కార్యదర్శి పాగె రంజిత్‌కుమార్, నాయకులు జిల్లెల శ్రీశైలం, మంత్రి సునీల్, బొంతల రవి తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టులకు సహకరించొద్దు



గొత్తికోయలతో మాట్లాడుతున్న ఎస్సై తమాషారెడ్డి

- గొత్తికోయగూడెంలో కార్డన్ సెర్చ్

పలిమెల : అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై తమాషారెడ్డి తెలిపారు. ఈ మేరకు కమ్యూనిటీ కాంటాక్ట్‌లో భాగంగా బుధవారం మండంలోని ముకునూరులోని గొత్తికోయగూడెంలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై తమాషారెడ్డి మాట్లాడుతూ గూడెంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చినా, సొంత గ్రామాలకు వెళ్లిపోయిన తప్పకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. మావోయిస్టులకు ఎవరు సహకరించొద్దని, వారి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. గూడెంలో ఏమైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సివిల్, టీజీఎస్‌పీ పోలీసులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న నిషిధర్‌రెడ్డి

రేగొండ : బీజేపీ బలోపేతానికి యువతతో పాటు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిషిధర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు దాసరి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. పార్టీని గ్రామస్థాయిలోను మరింత బలోపేతం చేయడానికి కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. నరేంద్ర మోదీ నాయకత్వాన్ని ప్రజలు విశ్వసించారని, అన్ని వర్గాల ప్రజలు, యువత సభ్యత్వం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య, పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్‌రావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ గాలిఫ్, నాయకులు పెండ్యాల రాజు, బానోత్ రాజేందర్, ఎర్రబాటి శివకృష్ణ, కొడగాని రాకేష్, సాదు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం



గోవిందరావుపేటలో చెక్కు అందజేస్తున్న నాయకులు



ఏటూరునాగారం: సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేస్తున్న నాయకులు

గోవిందరావుపేట : సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈమేరకు మండల పరిధిలోని పస్రా, కర్లపల్లి, గోవిందరావుపేట గ్రామాల్లో రాష్ట్ర మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ బుధవారం పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా బానోత్ కమలమ్మ, ఎం.అరుణ, డి.భవాని, ఇల్లందుల సాయిబాబా, గుండెబోయిన మల్లయ్య, నోముల స్వరూప, మాచర్ల భువనేశ్వరికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాం నాయక్, నాగేందర్ రావు, జెట్టి సోమయ్య, పులుగుజ్జు వెంకన్న, సాయిబాబు, కృష్ణ, చంద్రశేఖర్, రవి, సమ్మిరెడ్డి, నాగమణి, సునీత, వసంత, వెంకటేశ్వర రావు, లింగారెడ్డి, శ్రీను, శాంత, దామోదర్ రెడ్డి, శివ, మాజిత, వజ్రమ్మ, మల్లారెడ్డి పాల్గొన్నారు.

ఏటూరునాగారంలో..

ఏటూరునాగారం : మండలంలోని పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను అందజేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు బుధవారం తెలిపారు. మంత్రి సీతక్క, జిల్లా అధ్యక్షుడు అశోక్, బ్లాక్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న ఆదేశాల మేరకు గౌస్, వేణు, సదలి, నర్సయ్య, రామయ్య, శ్రీకాంత్, సుధాకర్, రాజారాం, నర్సయ్య, సమ్మక్క, పూజిత, అల్లంల రమేష్‌లకు సుమారుగా రూ.6లక్షల విలువైన చెక్కులు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్ల దేవేందర్, ఖలీల్, ఎల్లయ్య, లాలయ్య, ఎన్‌కేసీ గాంధీ, అక్షిత్, సులేమాన్, గౌష్, రంజిత్, కిషోర్ పాల్గొన్నారు.

'భీమ్' విగ్రహావిష్కరణకు సాయం



ఏటూరునాగారం : మండల కేంద్రంలోని వైజంక్షన్‌లో కొమురం భీమ్ విగ్రహావిష్కరణకు బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి నర్సింహారావు, మండల నాయకులు, కార్యకర్తలు రూ. 50వేలు సాయాన్ని ఆదివాసీ సంఘం నాయకుడు పాడెం కృష్ణప్రసాద్, తదితర నాయకులకు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గడదాసు సునీల్‌కుమార్, తుమ్మ మల్లారెడ్డి, తాడూరి రఘు, ఖాజాపాషా. రాంనర్సయ్య, గండెపల్లి నర్సయ్య, వావిలాల రాంబాబు, జాడి బోజారావు, కాళ్ల రామకృష్ణ, తాళ్లపెల్లి మోహన్ పాల్గొన్నారు.